


## 2ND MARCH TO 8TH MARCH, 2020

By considering the theme of International Women's Day-2020, UGC-Women's Studies Centre of KBN college Celebrated KBN Women's Week from 2nd March to 8th March, 2020 with a series of events.


- Competition on "Think Tank-A business ideate" On 2nd March, 2020 to all PG and UG students.



# మహిళలు అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి

వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న ఓ విద్యార్థిని


విజయవాడ పశ్చిమ, మార్చి 2: మహిళలు అన్ని రంగాల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని చిట్టూరి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఏ సుధారాణి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవ వేడుకలను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సోమవారం విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలను సుధారాణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ తమదైన ప్రతిభతో ముందుకు దూసుకెళుతున్నారని చెప్పారు. సీనియర్ అధ్యాపకురాలు కే కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జీ కృష్ణవేణి, అధ్యాపకులు ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

వన్‌టౌన్: విద్యార్థినులు అన్ని రంగాల్లోనూ ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చిట్టూరి పబ్లిక్ స్కూల్ హెచ్‌ఎం సుధారాణి అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవ వేడుకలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ మహిళలు సమాజంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. మహిళా భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నా పూర్తిస్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. సీనియర్ అధ్యాపకురాలు కృష్ణప్రియ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ తమదైన ప్రతిభతో ముందుకు దూసుకుపోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డాక్టర్ వీ.నారాయణరావు, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి, అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 03 March 2020 https://epaper.sakshi.com/c/4



- Competition on slow scooter driving on 3rd March, 2020: Around 100 members are participated in this programme.







# మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి

వన్‌టౌన్, మార్చి 3: మహిళలు ధైర్యసాహసాలతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వి.నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాలలోని ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు కళాశాలలో స్కూటర్ స్లో డ్రైవింగ్ పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారన్నారు. న్యాయనిర్ణేతగా హాజరైన ఎంఎస్ఆర్ హైస్కూల్ హెచ్ఎం శ్యామల మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత వేదిక కన్వీనర్ జి.కృష్ణవేణి, అకాడమిక్ డైరెక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్స్ వి.వరప్రసాద్, కె.నవీన్‌కుమార్, అధ్యాపకులు శైలజ, డి.హేమచంద్రరావు పాల్గొన్నారు.

స్లో డ్రైవింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణరావు, హెచ్ఎం శ్యామల

ABN Wed, 04 March 2020 https://epaper.andhrajyothy.com/c/49623895



# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

వన్‌టౌన్: ఆత్మస్థైర్యంతో యువతులు ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు పేర్కొన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మహిళలకు స్కూటర్ స్లోడ్రైవింగ్ పోటీలను కళాశాల గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ విజయాలను సాధిస్తున్నారన్నారు. మారుతున్న కాలానుగుణంగా మహిళలు తమ ప్రతిభకు పదును పెట్టాలని చెప్పారు. న్యాయనిర్ణేతగా హాజరైన ఎంఎస్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్యామల మాట్లాడుతూ మహిళలు లేకుండా సృష్టి లేదన్నారు. అయితే మహిళలకు ఇంకా సమాజంలో చిన్నచూపు తప్పడం లేదన్నారు. కార్యక్రమాన్ని మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, వైస్ ప్రిన్సిపాళ్లు ఈ.వరప్రసాద్, డాక్టర్ కె.నవీన్‌కుమార్, అధ్యాపకులు ఓ.శైలజ, డి.హేమచంద్రరావు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ నారాయణరావు

Wed, 04 March 2020 https://epaper.sakshi.com/c/49623841



# మహిళలు ధైర్యంతో ముందుకు సాగాలి

జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

స్లో స్కూటర్ రేసులో పాల్గొన్న విద్యార్థులు

- కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ నారాయణరావు

వన్‌టౌన్, మార్చి 3 (ప్రభన్యూస్):మహిళలు ధైర్యసాహసాలతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని కేబియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు చెప్పారు. కేబియన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని మహిళలకు స్కూటర్ స్లోడ్రైవింగ్ పోటీలను కళాశాల ఆటస్థలంలో నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోను ముందంజ వేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. అక్కడక్కడ చిన్న పాటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంతో భయాందోళనకు లోనవుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆత్మస్థైర్యం విడవకూడదన్నారు. ధైర్యంగా అటువంటి సంఘటలను తిప్పికొట్టాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా మహిళలు తమ ప్రతిభకు పదును పెట్టాలన్నారు. న్యాయనిర్ణేతగా మద్ది సుబ్బారావు ఆంగ్లమాధ్యమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. శ్యామల, మహిళా సాధికారతవేదిక కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి, అకడమిక్ డైరక్టర్ పీఎల్. రమేష్, వైస్ ప్రిన్సిపాల్స్ ఈ. వరప్రసాద్, డాక్టర్ కే. నవీన్ కుమార్, అధ్యాపకులు ఒ. శైలజ, వ్యాయామ అధ్యాపకులు డి. హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

Wed, 04 March 2020 https://epaper.prabhanews.com/c/49624007

# Workshop on Importance of Nurturing Gender Sensitivity (4th March, 2020)

In association with Tharuni Tharangalu, a Workshop on "Importance of Nurturing Gender sensitivity" was conducted on 4th March, 2020 by Smt. P. Devi, Convener, Joint Action for Women, Hyderabad.

The session was divided into 3 parts. The first part introduced an exercise to analyze the social conditioning that is ingrained in all human beings since birth. In this session, the participants were asked to write on 2 different pieces of paper what was the first word they would think of when they see the word "Man" and "Woman".

Some of the words the participants came up with were:

Woman - Complex, feminine, breasts, weak, gentle, loving, cosmetics, kindness, sexy, creative, human being, tender, compassionate, fun, inner strength, obedience, healing wounds. etc.

Man - Heavy, human being, courageous, strong, testosterone, tough, powerful, task-oriented, competitive, masculine, macho, aggression, leader, decisive, attractive, self-oriented, chauvinistic, dominant, always selfish, violent, serious etc.

This exercise was to analyze the social conditioning that is ingrained in all human beings since birth. The social conditioning normally dictates the role, image, and ability of each gender and confines them in exploring their potentials as a human being. It is prevalent in every aspect of our social life, including the family, peers, media, religion, politics, economics, and even the Church. Hence it is important to break away from these social conditioning in order to fully realize the true abilities and capabilities of every human being regardless of the sex she or he is born into.

The second part introduced WSCF AP sexual harassment policy. Each participant was distributed with the Policy on Sexual Harassment brochure developed by WSCF AP. Yock Leng highlighted the need to understand what is sexual harassment especially when during a regional program where there are participants from different countries with different attitudes and cultural backgrounds in comprehending sexual harassment. She also gave examples to the participants, what constitutes sexual harassment. They are:

· Unwanted and unreturned suggestive looks or stares;

· Unwanted sexual comments, teasing or jokes;

· Telephone calls or letters with sexual content directed at someone who has indicated they are not interested in this kind of contact;

· Obscene gestures;

· Following or stalking;

· Rape and attempted rape;

· Displaying drawings or publications of a sexual nature without permission or with the intention of upsetting someone;

Unwanted touching eg., putting an arm around shoulders, hugging, intentionally brushing or rubbing against someone;

Displaying genitals without mutual consent; Other forms of sexual assault.

The Policy on Sexual Harassment also offers suggestions and ways to deal with the occurrence of sexual harassment during a program. The organizers of any programs should pay attention in handling delicate situations whereby they have to deal with the victims and the harassers.

However, different cultures and traditions have different ways of greetings, conveying affection or gratitude to another person. In a regional program, there would be various cultures and traditions and thus various ways of greeting or conveying affection to the next person. Sometimes, these could lead to be mistaken as sexual harassment if the people do not understand the cultural backgrounds. In light of this, the third part of the session was an exercise which asked the participants to draw a female and male body and

shade on them the parts which they do not like others to touch. This exercise clearly indicated to all participants coming from different cultural backgrounds, the sensitivity everyone should adhere to. Hence any misunderstanding on sexual harassment could be clear.






**Smt. P.A. Devi, Convener, Joint Action for Women**



## మహిళలు హక్కులను సాధించుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్

సమాజంలోని వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు మహిళలు తమ హక్కుల సాధన సాధ్యమవుతుందని జాయింట్ యాక్షన్ ఫర్ ఉమెన్ సంఘం కన్వీనర్ పి.ఎ.దేవి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్, తరుణి తరంగాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినుల సంపూర్ణ అభివృద్ధి అంశంపై వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన పి.ఎ.దేవి మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంలో చోటుచేసుకుంటున్న వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ విజయాలను అందుకుంటున్నారని చెప్పారు. అదే క్రమంలో మహిళలపై అనేక దాడులు సైతం పెరుగుతున్నాయన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నా అవి పూర్తి భద్రతను కల్పించలేకపోతున్నాయన్నారు. ఆ క్రమంలో మహిళలు సమాజంలో జరిగే దాడులు లేదా ఇతర అన్యాయాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. వాటిని ధీటుగా ఎదుర్కొనే శక్తియుక్తులను కలిగి ఉండాలన్నారు. హక్కుల విషయంలో అవగాహన పెంచుకోవాలన్నారు. అంతేగాకుండా డిగ్రీలతో పాటు సమాజం పట్ల బాధ్యతలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. న్యాయవాది జ్యోత్స్న మాట్లాడుతూ మహిళల సంపూర్ణ వికాసానికి పలు సంస్థలు చక్కని సేవలందిస్తున్నా యన్నారు. కార్యక్రమాన్ని మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి, అధ్యాపకులు ఓ. శైలజ పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జాయింట్ యాక్షన్ ఫర్ ఉమెన్ సంఘం కన్వీనర్ దేవి (వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థినులు)

Thu, 05 March 2020
epaper.prajasakti.com/c/49658188



## హక్కులపై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్: రాజ్యాంగం కల్పించిన హక్కులపై యువతులు అవగాహన పెంచుకోవాలని జాయింట్ యాక్షన్ ఫర్ ఉమెన్ సంఘం కన్వీనర్ పీఏ దేవి అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్, తరుణి తరంగాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవంలో భాగంగా వర్క్‌షాప్ బుధవారం నిర్వహించారు. 'సంపూర్ణ అభివృద్ధి' అంశంపై పీఏ దేవి మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంలో చోటుచేసుకుంటున్న వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ విజయాలను అందుకుంటున్నారని చెప్పారు. అదే క్రమంలో మహిళలపై అనేక దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నా అవి పూర్తి భద్రతను కల్పించలేకపోతున్నాయని పేర్కొన్నారు. మహిళలపై జరిగే దాడులు ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అంతేకాకుండా డిగ్రీలతో పాటుగా సమాజంపై బాధ్యతలను కూడా పెంపొందించుకోవాలని కోరారు.

పీఏ దేవి

సాక్షి Thu, 05 March 2020
https://epaper.sakshi.com/c/49658623

# Awareness Programme
# on
# Basic Life Support Skills
# (6th March, 2020)

Organised an awareness Programme on Basic Life Support Skills by Dr. Y. Ashok, Ramesh Hospitals on 6th March, 2020.

From this awareness programme the students came to that how to save the victim from the life-threatening emergencies until the medical care is provided at the hospital.

He told that Basic life support (BLS) is a simple and effective maneuver that if performed well and in a timely manner will increase survival rate in most emergency situations. BLS procedures include cardiopulmonary resuscitation (CPR), bleeding control, artificial ventilation, and basic airway management.






ప్రతి కుటుంబంలోనూ మహిళల పాత్ర కీలకం

మాట్లాడుతున్న డాక్టర్ అశోక్ కుమార్

వన్‌టౌన్, మార్చి 8 : మహిళలు తమ ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని రమేష్ హాస్పటల్‌కు చెందిన వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఉమన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ మహిళల పాత్ర చాలా కీలకమైనదన్నారు. మహిళలు ఆరోగ్యంగా అవగాహనతో ఉన్నప్పుడే ఆ కుటుంబం చక్కగా జీవిస్తుందన్నారు. మహిళలు ప్రాథమిక చికిత్సతో పాటు వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వ్యాధులకు గల కారణాలు, అవి రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కళాశాలలో మహిళా అభ్యుదయానికి సంబంధించిన పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తమ వేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలను నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ, తదితరులు పాల్గొన్నారు.

విద్యాధరపురంలో....

విద్యాధరపురం కామకోటినగర్‌లోని 38, 39, 40, 44 డివిజన్ల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా పార్టీలో మహిళా కార్యకర్తలు అల్లంపూడి రజనీ, మాసాబత్తుల మల్లీశ్వరి, అడపాక దుర్గ, ముద్దని రమణమ్మ, ఎండీ షమీనా, వేల్పూరి దుర్గ, వేల్పూరి సంతోషిలను ఘనంగా సత్కరించారు. సిటీ సెక్రటరీ పొట్టి శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, పార్టీ నాయకులు అప్పన్న భరత్ కుమార్, బందారు సత్య సుధాకర్, దివ్వెల రామాంజనేయులు, ఎల్.నరసింహానందశర్మ, ఎస్.రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Mon, 09 March 2020 https://epaper.andhrajyothy.com/c/49795931



# మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డాక్టర్ అశోక్ కుమార్

వన్‌టౌన్, మార్చి 8 (ప్రభన్యూస్): మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రమేష్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్ చెప్పారు. పాతబస్తీలోని కేబి యన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వ ర్యంలో మహిళా దినోత్సవాన్ని పురష్క రించుకుని బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యులు అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోను మహిళల పాత్ర చాలా కీలకమైందన్నారు. మహిళలు ఆరో గ్యంగా అవగాహనతో ఉన్నపుడే ఆ కుటుంబం చక్కగా జీవిస్తుందన్నారు. అందులోని కుటుంబ సభ్యులు కూడా మంచి విజయాలను అందుకుంటారని చెప్పారు. మహిళలు ప్రధమ చికిత్సతో పాటుగా వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వ్యాధులకు గల కారణాలు, అవి రాకుండా ఉండేందుకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారా యణరావు మాట్లాడుతూ కళాశాలలో మహిళాభ్యుదయానికి సంబంధించిన పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అశోక్ కుమార్

వివరించారు. విద్యార్థి నులు ఆయా కార్యక్రమాలను సద్వని యోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి, అధ్యాపకులు శైలజ పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Mon, 09 March 2020
https://epaper.prabhanews.com/c/49791272

# ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్: మహిళలు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని రమేష్ హాస్పి టల్‌కు చెందిన వైద్య నిపుణుడు డాక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవానం పురస్కరించుకొని బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారతీయ కుటుంబంలో మహిళల పాత్ర చాలా కీలక మైనదన్నారు. మహిళలు ఆరోగ్యంగా, అవగాహనతో ఉన్నప్పుడే ఆ కుటుంబం చక్కగా జీవిస్తుందన్నారు. మహిళలు ప్రథ మచికిత్సతో పాటుగా వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వ్యాధులకు గల కార ణాలు, అవి రాకుండా ఉండేందుకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆయా అంశాలను వివరిస్తూ పలు అంశా లపై అవగాహన కల్పించారు. అంతేకాకుం డా మహిళలు ఆహారపు అలవాట్లపై జాగ్ర త్తగా ఉండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ కళాశా లలో మహిళాభ్యుదయానికి సంబంధిం



మాట్లాడుతున్న డాక్టర్ అశోక్‌కుమార్

చిన పలు కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహిళా సాధికారత వేధిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థిను లకు పలు అంశాలపై అవగాహన కల్పించ డంతో పాటుగా మహిళా దినోత్సవం స్ఫూర్తిదాయకంగా నిర్వహించామని తెలి పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 09 March 2020
https://epaper.sakshi.com/c/49796739

# మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి


**ప్రజాశక్తి - వన్‌టౌన్**

మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రమేష్ హాస్పిటల్‌కు చెందిన వైద్య నిపుణులు డాక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. వన్‌టౌన్ కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లా డుతూ ప్రతి కుటుంబంలోనూ మహిళల పాత్ర చాలా కీలకమైన దన్నా రు. మహిళలు ఆరోగ్యం గా అవగాహనతో ఉన్నప్పుడే ఆ కుటుంబం చక్కగా జీవిస్తుం దన్నారు. అందు లోను కుటుంబ సభ్యులు సైతం మంచి విజయాలను అందుకుంటారని చెప్పారు. మహిళలు ప్రథమ చికిత్సతో పాటుగా వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వ్యాధులకు గల కారణాలు, అవి రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆయా అంశాలను వివరిస్తూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంతేగాకుండా మహిళలు ఆహారపు అలవాట్లపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ కళాశాలలో మహిళాభ్యుదయానికి సంబంధించిన పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థినులు ఆయా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ అశోక్ కుమార్

ప్రజాశక్తి Mon, 09 March 2020
epaper.prajasakti.com/c/49791017




- On 8th March 2020 Women's Studies Centre presented best teacher awards for women faculty of several colleges in and around Vijayawada-1 by Smt. Nandamuri Lakshmi parvathi, Chairperson, AP Telugu Academy.
- On that day prizes were given to the winners of the competitions.



**Principal Dr. V. Narayana Rao addressed the gathering**



**Women's Studies Centre Report by Smt. A. Krishna Priya, Director, Women's Studies Centre**



**Motivational talk by the Chief Guest Smt. Nanadamuri Lakshmi Parvathi, Chairperson, AP Telugu Academy**

# Presentation of Awards to the best teachers



Dr. N. Usha from Krishna University



Prof. Saraswathi Raju Iyer from Acharya Nagarjuna University



Smt. D. Tabitha from Andhra Loyola College



Smt. P. Sailaja from SRR & CVR College



Miss. N. Kavitha from Prabhas degree College



Dr. K. Anuradha, Siddhartha Law College



Dr. A. Rama Devi from P.S.C.M.R. College



Dr. V. Subhashini, KBN College



Dr. M. Vijaya Lakshmi, Siddhartha Pharmacy College



Dr. M. Nalini, SDMS College



Dr. Sr. Candy D Cunha, ALC Engineering College



Dr. M. Manoranjani, PB Siddhartha College



Felicitation to the Chief Guest Smt. Nandamuri Lakshmi Parvathi, Chairperson, AP Academy




## Prize distribution to the winners by the Chief Guest:






# విద్య ద్వారానే మహిళా వికాసం

## తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి

విజయవాడ పశ్చిమ, మార్చి 6: విద్యద్వారానే మహిళా వికాసం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. కెబీఎస్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా నందమూరి లక్ష్మీపార్వతి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతోందన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న కొన్ని దేశాల్లోనూ 1985 వరకూ మహిళలకు ఓటు హక్కు లేదంటే మహిళల పట్ల ఎంత వివక్ష కొనసాగుతుందో అర్ధమవుతుందన్నారు. ప్రతి రెండు నిమిషాలకు ఒక లైంగిక వేధింపు, ప్రతి ఐదు నిమిషాలకు ఒక గృహహింస చోటు చేసుకుంటున్నాయన్నారు. 6నెలల చిన్నారి నుంచి 80ఏళ్ల వృద్ధురాలి వరకూ లైంగిక వేధింపులకు గురి కావటం వంటి సంఘటనలు సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దయనీయ పరిస్థితులకు అద్దం పడుతున్నాయన్నారు. అంతేకాకుండా దేశంలో 14 సంవత్సరాలుగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోలేదన్నారు. దేశంలో రామచంద్రగుహ కమిషన్ మహిళల స్థితిగతులపై ఏనాడో సమర్పించిన నివేదికలోని సంఘటనలు నేటికి మార్పు రాలేదన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఉషా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో విశ్వవిద్యాలయం పరిధిలో అత్యధికంగా విద్యార్థులు ఉన్న కళాశాల తమదేన్నారు. 5680 మంది విద్యార్థులు ఉండగా అందులో మూడు వేల మంది విద్యార్థినులు తమ వద్ద విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. వివిధ కళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా ఉత్తమ సేవలందిస్తున్న మహిళలను మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా లక్ష్మీపార్వతి చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్ ఉమెన్ స్టడీ సెంటర్ డైరెక్టర్ కె కృష్ణప్రియ, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి కృష్ణవేణి, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ పి భారతీ, ఎంబీఏ విభాగాధిపతి మజరున్నీసా, అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.




Andhra Bhoomi

సభలో ప్రసంగిస్తున్న తెలుగు అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి

# విద్యతోనే మహిళా వికాసం

▸ ఏపీ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి

**వన్‌టౌన్, మార్చి 6 :** విద్య ద్వారానే మహిళా వికాసం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా నందమూరి లక్ష్మీపార్వతి హాజరై ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతోందన్నారు. దేశంలో 14 సంవత్సరాలుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోలేదన్నారు. రామచంద్ర గుహ కమిషన్ మహిళల స్థితిగతులపై ఏనాడో సమర్పించిన నివేదికల్లోని సంఘటనలు నేటికీ మార్పు రాలేదన్నారు. మహిళల వికాసానికి ఏపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. వేదాలు, ఉపనిషత్తులు, భర్తృహరి సుభాషితాలు వివరిస్తూ విద్య పరమార్థాన్ని, మహిళల విశిష్టతను ఆమె వివరించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉషా మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ జిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో అత్యధికంగా విద్యార్థినులు ఉన్న కళాశాల తమదే అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్, ఉమన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ కె.కృష్ణప్రియ, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ పి.భారతి, ఎంబీఏ విభాగాధిపతి మజరున్నీసా, అధ్యాపకులు శైలజా పాల్గొన్నారు.



అధ్యాపకులను సత్కరించిన లక్ష్మీపార్వతి

**మహిళా అధ్యాపకులకు సత్కారం:** వివిధ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా ఉత్తమ సేవలను అందిస్తున్న మహిళలను మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా లక్ష్మీపార్వతి చేతుల మీదుగా సత్కరించారు.

ఆంధ్రజ్యోతి Sat, 07 March 2020
https://epaper.andhrajyothy.com/c/49730644



# విద్యతోనే మహిళా వికాసం సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

హాజరైన లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ నేటికీ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి కొన్ని దేశాల్లోనూ 1985 వరకూ మహిళలకు ఓటు హక్కు లేదంటే మహిళల పట్ల ఎంత వివక్షత కొనసాగుందో అర్థమవుతుందన్నారు. ప్రతి రెండు నిమిషాలకు ఒక లైంగిక వేధింపు, ప్రతి ఐదు నిమిషాలకు ఒక గృహహింస, ఆరు నెలల చిన్నారి నుంచి 80 యేళ్ళ వృద్ధురాల వరకూ లైంగిక వేధింపులకు గురికావటం దురదృష్టకరమన్నారు. ఇటువంటి పరిస్థితులు మన దయనీయ పరిస్థితులను తేటతెల్లం చేస్తున్నాయన్నారు. అదేవిధంగా దేశంలో 14 యేళ్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోలేదన్నారు. మనదేశంలో మహిళలను దేవతలుగా ఆరాధిస్తారే తప్ప హక్కుల విషయంలో మాత్రం గుర్తింపు రావటం లేదన్నారు. కానీ ఏపిలో మాత్రం ఇందుకు భిన్నంగా మహిళల హక్కుల విషయంలోను, వారి సంక్షేమానికి అనేక విధాలుగా పాటు పడుతుందన్నారు. విద్యా ద్వారానే సంస్కారాన్ని పెంపొందించుకుని ప్రతి ఒక్కరూ ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. పలు దేశాల్లో మహిళా శ్రామికులు తమ హక్కుల కోసం సాగించిన వీరోచిత పోరాటానికి సూచికంగా ఐక్యరాజ్యసమితితో పాటుగా అనేక దేశాలు మార్చి ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవంగా ప్రకటించి ఆచరిస్తున్నారన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. ఉషా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోను అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారన్నారు. అయితే ఇంకా సమాజంలో మహిళల పట్ల కొంత వివక్షత కనపడుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో అత్యధికంగా విద్యార్థులు ఉన్న కళాశాల తమదేనన్నారు. 5680 మంది విద్యార్థులు ఉండగా అందులో మూడు వేల మంది విద్యార్థినులు తమ వద్ద విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్, ఉమెన్ స్టడీ సెంటర్ డైరక్టర్ డాక్టర్ కే. కృష్ణప్రియ, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ డాక్టర్ జి. కృష్ణవేణి, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ పీ. భారతి, ఎంబీఏ విభాగాధిపతి మజరున్నీసా, అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.



Sat, 07 March 2020
https://epaper.prabhanews.com/c/49738611

# విద్యతోనే మహిళా వికాసం




మాట్లాడుతున్న లక్ష్మీపార్వతి

**తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతి**

వన్‌టౌన్, మార్చి 6 (ప్రభన్యూస్) : విద్యతోనే మహిళా వికాసం సాధ్యపడుతుందని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. పాతబస్తీలోని కేబియస్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

మిగతా 2లో..

epaper.prabhanews.com
విజయవాడ ఆంధ్రప్రభ Sat, 07 March 2020
https://epaper.prabhanews.com/c/49730367

ఈనాడు
epaper.eenadu.net

# విద్యతోనే మహిళా వికాసం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్య వల్లనే మహిళా వికాసం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ లక్ష్మీ పార్వతి అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఉమెన్‌స్టడీ సెంటరు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు కొనసాగుతుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ నారాయణరావు, ఉమెన్ స్టడీ సెంటరు డైరెక్టర్ కృష్ణప్రియ, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ జి. కృష్ణవేణి, ఐక్యూఏసీ కన్వీనర్ భారతి, ఎంబీఏ విభాగాధిపతి మజరున్నీసా, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ఉషను సత్కరిస్తున్న లక్ష్మీపార్వతీ, మహిళా అధ్యాపకులు

## మహిళా విద్యావేత్తలకు సత్కారం

వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా సేవలు అందిస్తున్న మహిళలను సత్కరించారు. డాక్టర్ ఎన్. ఉష (కృష్ణా విశ్వవిద్యాలయం), సరస్వతీ రాజఅయ్యార్ (ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం), డాక్టర్ వీ. సుభాషిణి (కేబీఎన్ కళాశాల), డాక్టర్ ఎ. విజయలక్ష్మి (కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మా కళాశాల), డాక్టర్ కెండీ డీచున్హా (ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాల), డాక్టర్ ఎం. మనోరంజని (పీబీ సిద్ధార్థ మహిళా కళాశాల), డాక్టర్ కె. అనూరాధ (సిద్ధార్థ లా కళాశాల), డాక్టర్ రమాదేవి (పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల), డి. కవిత (ఆంధ్రా లయోలా కళాశాల), పి. శైలజ (ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల), ఎస్. కవిత (ప్రభాస్ కళాశాల), డాక్టర్ లిటిల్‌ఫ్లవర్ (స్టెల్లా కళాశాల) తదితరులను లక్ష్మీ పార్వతీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

Date : 07/03/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo : Page 13